క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ అర్బన్: ఉట్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో గల యాద్గార్‌పల్లి, ఉట్లపల్లి, కాల్వపల్లి గ్రామాలతో పాటు ఇండస్ట్రియల్–2 ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో రూరల్ ఏఈ అమర్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో నూతన సబ్‌స్టేషన్‌కు ఉట్లపల్లి ఫీడర్‌నుంచి వచ్చే లైన్ కనెక్షన్ పనులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. గృహ, వాణిజ్య, వ్యవసాయ, పరిశ్రమల విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

విశ్వకర్మ యోజనతో యువతకు స్వయం ఉపాధి



కిట్లను అందజేస్తున్న చిల్లంచర్ల అభి

మిర్యాలగూడ టౌన్ : ప్రధాని మోదీ ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన విశ్వకర్మ యోజన పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి లభిస్తుందని విశ్వకర్మ యోజన పథకం మిర్యాలగూడ నియోజకవర్గ కో కన్వీనర్ చిల్లంచర్ల అభి అన్నారు. పట్టణానికి చెందిన కిరణ్‌రాజు, ఆవుల నరేష్, శ్రీకాంత్, మాతంగి అనిల్,, నవీన్‌లకు మంజూరైన విశ్వకర్మ యోజన పథకం కిట్లను ఆదివారం ఖమ్మం రోడ్డులో గల ప్రధాన పోస్టాఫీసు వద్ద పంపిణీ చేశారు.

తిరునగరు మల్లేశ్వరమ్మకు నివాళి



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన మిర్యాలగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ తిరునగర్ భార్గవ్ తల్లి మల్లేశ్వరమ్మ దశదిన కర్మకు మాజీ ఎమ్మెల్యేలు నలమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దుర్గంపూడి నారాయణరెడ్డి, బైరం సంపత్, అంగోతు హతీరాంనాయక్, కుందూరు వీరకోటిరెడ్డి, సోము సైదిరెడ్డి, ధనావత్ వెంకటేశ్వర్లు, బాల సత్యనారాయణ, బైరం గోపి, రమావత్ వినోద్‌నాయక్, రఫి, రమేష్, లింగానాయక్, బంటు నాగయ్య, ఇమ్రాన్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతిని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు



దుబ్బతండాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు

మిర్యాలగూడ టౌన్ : ప్రపంచ మానవాళి శాంతిగా ఉండాలని కోరుతూ ఆదివారం మిర్యాలగూడ పట్టణ సమీపంలోని దుబ్బతండాలో గల విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరంలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్ ధీరావత్ హన్యానాయక్, పాస్టర్ రమాబాయి, శ్రీనివాస్, సంతోష్, అవినాశ్‌రెడ్డి, సుచరిత, కళ్యాణ్, మేరీ, పాల్, పాపయ్య, కోటయ్య, దేశ్యానాయక్, బోజ్యానాయక్ తదితరులున్నారు.

రాజీవ్ యువ వికాసాన్ని వెంటనే అమలు చేయాలి



మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్

వేములపల్లి: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్ కోరారు. ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పి రూ.6వేల కోట్లతో పథకాన్ని ప్రారంభించి అర్ధాంతరంగా నిలిపివేసిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. సమావేశంలో పతాని శ్రీను, వడ్డెగాని సైదులు, నాగేశ్వర్‌రావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు

మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజక వర్గాల్లోని అన్ని గ్రామాల్లో ఆదివారం మొదటి రోజు ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలను పట్టణ, గ్రామ కూడళ్లలో పెట్టి మహిళలు, యువతులు, విద్యార్థినులు ఆనందంగా ఆడిపాడారు. ఊరూవాడా బతుకమ్మ పాటలతో హోరెత్తాయి. దీంతో సందడి వాతావరణం నెలకొంది.

– సాక్షి నెట్‌వర్క్



వేములపల్లి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పెద్దవూర : బతుకమ్మలకు పూజలు చేస్తున్న మహిళలు



నాగార్జుసాగర్ : బతుకమ్మ ఆడేందుకు వెళుతున్న (టూరిజం)విజయవిహార్ ఉద్యోగులు



హాలియా : శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



హాలియాలో బహుమతులు అందజేస్తున్న కమిషనర్ రామదుర్గారెడ్డి





చింతపల్లిలో బతుకమ్మలతో మహిళలు



గుర్రంపోడు మండలం కొప్పోలు రామాలయంలో..





పెద్దవూర : బతుకమ్మలను పేర్చుతున్న మహిళలు



నిడమనూరు : రామాలయం వద్ద..



మిర్యాలగూడ పట్టణంలోని ముత్తిరెడ్డికుంటలో బతుకమ్మ ఆటాడుతున్న మహిళలు



మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీలో గల శ్రీకోదండ రామాలయంలో బతుకమ్మ ఆటాడుతున్న మహిళలు

బాధిత కుటుంబాలకు పరామర్శ



పూలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

హాలియా : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుములకు చెందిన కుందూరు భరత్‌రెడ్డి, బొమ్ము పూలమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఆదివారం అనుములలోని బాధిత నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బొమ్ము పూలమ్మ, కుందూరు భరత్‌రెడ్డి చిత్రపటాలకు మాజీ మంత్రి జానారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనుముల మండలంలోని కొట్టాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోసంగి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురికాగా.. స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి వెంకటేశ్వర్లును పరామర్శించారు. నాయుడుపాలెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మోతీలాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, గౌనీ రాజా రమేష్ యాదవ్, పిల్లి ఆంజనేయులు, జూపల్లి శ్రీనివాస్, మిట్టపల్లి వాసులు, రావుల రాంబాబు, రావుల శ్రీనివాస్ యాదవ్, పాండునాయక్, గోర్ల ఈదయ్య, కిరణ్, రిక్కల సుధాకర్‌రెడ్డి, సర్దార్ నాయక్, దుండిగల నరసింహ, బొమ్మిశెట్టి అమరయ్య, బ్రహ్మచారి తదితరులు ఉన్నారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



పెద్దవూర : కళాకారుల నృత్యాలతో అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువస్తున్న భక్తులు



హాలియాలో దేవీ నవరాత్రులకు ముస్తాబైన మండపం

హాలియా : హాలియా మున్సిపాలిటీ కేంద్రంలోని స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు ఎస్‌వీఎస్ యూత్ ఆధ్వర్యంలో దుర్గా దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పురోహితుడు గోవర్ధనా రాఘవాచార్యులు తెలిపారు. ఆదివారం ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 22న మహాచండిదేవి రూపంలో, 23న బాల త్రిపురసుందరిదేవిగా, 24న శ్రీగాయత్రీ దేవిగా, 25న అన్నపూర్ణాదేవి రూపంలో, 26న శ్రీమహాలక్ష్మి రూపంలో, 27న శ్రీలలిత త్రిపురదేవి రూపంలో, 28న శాకాంబరిదేవి రూపంలో, 29న శ్రీమహా సరస్వతిదేవీ రూపంలో, 30న మహాదుర్గాదేవి రూపంలో, అక్టోబర్ 1న మహిషాసురమర్ధిని రూపంలో అమ్మవారిని అలంకరించనున్నట్లు పురోహితుడు రాఘవాచార్యులు పేర్కొన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని పలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేశారు.

యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

మాడుగులపల్లి: రైతులకు సకాలంలో యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మారుతి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే రైతులు యూరియా కోసం నానా తంటాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, పుల్లెంల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురు కాంగ్రెస్ కార్యకర్తల చేరిక



బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పుతున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట: నేరెడుగొమ్ము మండలం ధర్మారేఖ్యతండాకు చెందిన వందమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని, ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోతోందని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని, ముమ్మందు మరికొందరు బీఆర్‌ఎస్‌లో చేరుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిషేక్ నాయక్, మాజీ సర్పంచులు చెన్నానాయక్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యమే కారణం

నల్లగొండ టూటౌన్: ఇద్దరు విద్యార్థులు స్కూల్ బస్‌ల కింద పడి చనిపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జయేందర్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని ఏబీవీపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దవూర, నల్లగొండలో స్కూల్ బస్‌ల కింద పడి చిన్నారులు చనిపోవడం బాధాకరమన్నారు. జిల్లాలో రెండు ఘటనలు చోటుచేసుకున్నా విద్యాశాఖ, రోడ్డు రవాణా శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా కొన్ని పాఠశాల భవనాలు, వసతి గృహాలు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయని, అధికారులు వాటిని తనిఖీ చేయాలన్నారు.ఈ సమావేశంలో ఏబీవీపీ నాయకులు శంకర్, శివ, పరమేష్ పాల్గొన్నారు.

ఆకతాయిలకు పోలీసుల కౌన్సిలింగ్

నల్లగొండ: ఇటీవల నల్లగొండ పట్టణంలో వాహనదారులను అసౌకర్యానికి గురిచేస్తున్న ఆకతాయిలను గుర్తించి ఆదివారం నల్లగొండ టూటౌన్ ఎస్ఐ సైదులు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకున్న అనంతరం వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపరాదని, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. బైక్ స్టంట్స్, డేంజర్ డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. మైనర్లకు వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదన్నారు. విద్యార్థులకు ఒకసారి కేసు నమోదైతే వారి భవిష్యత్ నాశనమవుతుందని గుర్తుంచుకోవాలని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చందంపేట: చందంపేట మండల ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం చందంపేట మండలంలోని పోలేపల్లి స్టేజీ వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యాసాని రాజవర్ధన్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో హైదరాబాద్‌కు చెందిన నీలాద్రి ఆస్పత్రి వైద్య బృందం ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించింది. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించింది. ఈ సందర్భంగా యాసాని రాజవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలోనే మండలంలో మరో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రణధీర్‌రెడ్డి, సిద్ధార్థ్, అక్షయ, లయన్స్ క్లబ్ సభ్యులు నీలా బుచ్చయ్య, మల్లయ్య, నీలా రవి, రాంచౌహాన్, నాయకులు లోకసాని పద్మారెడ్డి, తిప్పర్తి రుక్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న మత్స్య సంఘం నాయకులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపాలిటీలోని శివాజీనగర్‌కు చెందిన ఇంజమూరి చంద్రయ్య ఇటీవల మృతి చెందాడు. ఆదివారం మత్స్యశాఖ అధ్యక్షుడు యామిని వీరయ్యతో పాటు సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, నందిపాటి నర్సింహ, కాసాని సైదులు, ఇంజమూరి సైదులు, ఇంజమూరి శ్రీను, వడ్డెగాని సైదులు తదితరులున్నారు.

లక్ష్మణ్‌బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి



హాలియాలో కొండా లక్ష్మణ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు



కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : తెలంగాణ ఉద్యమ పితామహుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల బాపూజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశెట్టి కోటేశ్వర్‌రావు, పెండ్యాల పద్మ, తిరందాసు విష్ణు, శిరసనగండ్ల ఈశ్వరచారి, కూరపాటి సాంబశివరావు, ఆంజనేయులు, కిరణ్, అంజయ్య, కిరణ్, చిలుకూరి శ్యామ్, బావండ్ల పాండు, బాలు పాల్గొన్నారు.

మంత్రి పదవినే త్యాగం చేసిన మహనీయుడు బాపూజీ

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ తొలి దశ ఉద్యమం సమయంలో మంత్రి పదవిని, ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసిన మహానేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి నిర్వహించారు. సాగర్ రోడ్డులో గల ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సజ్జల నాగిరెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, చిలుకూరి రమాదేవి, చిలుకూరి శ్యాం, చిల్లంచర్ల అభి, జానకిరాంరెడ్డి, పులి విద్యాసాగర్, నక్క రవిబాబు, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మంద శివ, కొంగరి వెంకటరమణ తదితరులున్నారు.

బీసీ భవనంలో..

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో గల బీసీ భవనంలో చేనేత సంఘం, బీసీ జేఏసీల ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో పున్నా రాములు, కస్తూరి ప్రభాకర్, డాక్టర్ జాడీ రాజు, రాపోలు పరమేష్, మాలోతు దశరథ నాయక్,, రవికుమార్, తిరందాసు వేణు, దయాకర్, అశోక్, శేఖర్, జయరాజు, మురళి యాదవ్, ఈశ్వరాచారి పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవితం ఆదర్శం

హాలియా : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవితం ఆదర్శనీయమని పట్టణ పద్మశాలి అధ్యక్షుడు కుకుడాల ఆంజనేయులు, కార్యదర్శి గడ్డం రమణయ్య అన్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హాలియా పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కోశాధికారి నామని సుధాకర్, చెరుపల్లి ముత్యాలు, శ్రీను, గడ్డం కృష్ణ, శ్రీను, పొదిల కృష్ణ, మంగయ్య, కుకుడాల నరేష్, సంతోష్,నవీన్, శ్రీను, వెంకటేశ్వర్లు, కోటి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిపై ఆరోపణలు అవాస్తవం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిపై బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని పీసీసీ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, రామలింగయ్యయాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిపై విమర్శలు చేయడం సరికాదన్నారు. యూరియా పంపిణీలో అవినీతి జరిగిందని చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. కేంద్రం నుంచి యూరియాను జిల్లాకు సరఫరా చేయించడంలో పూర్తిగా విఫలమైన బీజేపీ నాయకులు ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించేందుకు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో గుండు నరేందర్, బెజ్జం సాయి, పైడిమర్రి నరసింహారావు, దేశిడి శేఖర్‌రెడ్డి, జానకిరెడ్డి, గంధం రామకృష్ణ, అజహర్, సికిందర్ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి రూ.150కోట్లు కేటాయించాలి

మిర్యాలగూడ: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ.150కోట్లు కేటాయించాలని ముస్లిం బీఆర్‌ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం ఏ.రెహమాన్‌ఖాన్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడారు. దూదెకుల, ఫకీర్ వర్గాలకు బైక్‌ల కోసం రూ.లక్ష ఇవ్వడం సరికాదని, రూ.లక్షను నేరుగా అందించడం ద్వారా వారికి ఇష్టమైన వ్యాపారం చేసుకొని అభివృద్ధి చెందుతారని తెలిపారు.

సీఐటీయూ పట్టణ కన్వీనర్‌గా రామ్మూర్తి

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణ సీఐటీయూ కన్వీనర్‌గా తిరుపత్తి రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన సీఐటీయూ జనరల్‌బాడీ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు.

ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చడం సరికాదు

కొండమల్లేపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టానుసారంగా ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చడం సరికాదని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్ అన్నారు. ఆదివారం ట్రిపుల్ ఆర్ ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా పలువురు బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా దస్రూనాయక్ మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చడంతో చిన్న, సన్నకారు రైతులకు నష్టం జరుగుతుందన్నారు. అరెస్టయిన వారిలో రమావత్ శ్రీనునాయక్, పెద్దిశెట్టి సత్యనారాయణ, తోపల్లి వెంకటేశ్వర్లు, పాండు, నాని, హబీబ్ తదితరులున్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

నేరేడుచర్ల : నేరేడుచర్ల పట్టణం, మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను ఆదివారం స్థానికంగా తహసీల్దార్ సురగి సైదులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, రణపంగ నాగయ్య, పాల్వాయి కృష్ణమూర్తి, రామకృష్ణారెడ్డి, చంద్రమ్మ, రామకృష్ణ తదితరులున్నారు.